క్లుప్తంగా

కొండగట్టుకు పాదయాత్ర

కెరమెరి: మండలంలోని సావరఖెడా గ్రామం నుంచి సోమవారం ఆంజనేయ దీక్షాపరులు కొడగట్టు వరకు పాదయాత్రగా బయలుదేరారు. సుమారు 154 కిలో మీటర్ల దూరం మండుటెండలో పాదరక్షలు లేకుండా బయలుదేరారు. ఈనెల 11న రాత్రి కొండగట్టుకు చేరి 12న దీక్ష విరమణ చేయనున్నట్లు స్వాములు తెలిపారు.

నేడు శోభాయాత్ర

తిర్యాణి: హనుమాన్ జయంతిని పురస్కరించుకొని మంగళవారం మండలంలో మహా శోభాయాత్ర నిర్వహించనున్నట్లు హనుమాన్ మాలధారులు ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలోని తలండి రామాలయం నుంచి చింతపెల్లి గ్రామంలోని హనుమాన్ ఆలయం వరకు సాగింది. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

ముగ్గురు కానిస్టేబుళ్ల బదిలీ


సన్మానిస్తున్న సిబ్బంది

కెరమెరి: మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్లలో ఐదు సంవత్సరాలుగా విధులు నిర్వహిస్తున్న ముగ్గురు కానిస్టేబుళ్లు బదిలీ అయ్యారు. చౌహాన్ ప్రేంసింగ్, అజ్మీర లక్ష్మికి ఆసిఫాబాద్ పీఎస్‌కు, కనక జంగు జైనూర్ పోలీస్‌స్టేషన్‌కు బదిలీపై వెళ్లారు. కాగా సోమవారం పోలీస్ సిబ్బంది వారిని ఘనంగా సత్కరించారు. హెడ్ కానిస్టేబులు మురహరి, భీంరావు, శ్రావణ్ పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ


చెక్కులు పంపిణీ చేస్తున్న నాయకులు

పెంచికల్‌పేట్: మండలంలోని గొంట్లపేట్, ఎల్లూర్, కొత్తగూడ గ్రామాలకు చెందిన మొగిలి భీమయ్య, డోకె లావణ్య, అప్పాజి హరీశ్, కుకిడే వెంకన్న, గోలేటి బాపులకు సీఎం సహాయ నిధి చెక్కులు మంజూరు కాగా సోమవారం బీజేపీ నాయకులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు కుకిడే రాజేశ్వర్, ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు చప్పిడే సత్యనారాయణ, బండి ప్రభాకర్, మధుకర్, బాపూజీ, రవి, అనంతరావు, సత్యన్న పాల్గొన్నారు.

'కాంగ్రెస్‌తోనే అభివృద్ధి'


యాత్రలో పాల్గొన్న నాయకులు

కెరమెరి: కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యమని కాంగ్రెస్ కమిటీ మండలాధ్యక్షుడు ఆత్రం కుసుంబ్‌రావు అన్నారు. జై బాపు, జై భీం, జై సంవిధాన్ యాత్ర సోమవారం మండలంలోని సావర్‌ఖెడా గ్రామంలో కొనసాగింది. బీజేపీ రాజ్యాంగాన్ని మార్చే కుట్ర చేస్తుందని ఆరోపించారు. కార్యక్రమంలో నాయకులు మునీర్ అహ్మద్, శ్రీనివాస్ దండుగుల, లింబారావు, న్యానేశ్వర్, తుల్సిరాం, తదితరులు పాల్గొన్నారు.

పేకాట ఆడుతున్న నలుగురిపై కేసు

దహెగాం: పేకాట ఆడుతున్న నలుగురు వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై రాజు తెలిపారు. ఎస్సై కథనం ప్రకారం.. మండలంలో అమర్‌గోండ శివారులో పేకాడ ఆడుతున్నట్లు తమకు అందిన సమాచారం మేరకు ఆదివారం పేకాట స్థావరంపై దాడులు చేశామని పేర్కొన్నారు. నలుగురు వ్యక్తులను అదుపులో తీసుకోని వారి వద్ద నుంచొ రూ. 880 నగదుతో పాటు మూడు బైక్‌లు స్వాధీనం చేసుకున్నామన్నారు. చినరాస్పెల్లి గ్రామానికి చెందిన సామెల తిరుపతి, జలపతి, సత్తయ్య, చంద్రపల్లి గ్రామానికి చెందిన ఆత్రం మారయ్యలపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

ద్విచక్రవాహనం చోరీ

చింతలమానెపల్లి: మండలంలోని లంబాడిహేటి గ్రామంలో శనివారం ద్విచక్రవాహనం చోరీకి గురైంది. గ్రామానికి చెందిన జరుపుల భీములు బైక్ నంబరు టీఎస్ 20 ఏ 6695 ద్విచక్రవాహనం ఇంటివద్ద నిలిపి ఉంచాడు. గత శనివారం ఉదయం సేవాలాల్ దీక్ష విరమణకు వెళ్లి సోమవారం ఉదయం తిరిగివచ్చాడు. ఇంటివద్ద బైక్ కనిపించక పోవడంతో చోరీకి గురైనట్లు గుర్తించాడు. దీంతో బాధితుడు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు.

పంచాయతీ ఆదాయానికి గండి

- ప్రైవేట్ చేతుల్లో వారసంత
- మౌలిక సదుపాయాలు కరువు
- ఇబ్బంది పడుతున్న ప్రజలు


మండల కేంద్రంలోని వారసంత

తిర్యాణి: వారానికి సరిపడ కూరగాయలు, నిత్యావసర సరుకులు కొనుగోలు చేసేందుకు చిన్న చిన్న పట్టణంలో, మేజర్ గ్రామపంచాయతీలల్లో సంత నిర్వహణ చేస్తుంటారు. కాగా మండల కేంద్రంలో నిర్వహించే వారసంతకు ప్రతీ వారం వందల సంఖ్యలో మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన ప్రజలు వచ్చి తాముకు కావాల్సిన వస్తువులను కొనుగోలు చేస్తారు. కానీ క్షేత్రస్థాయిలో వారసంత ప్రైవేటు స్థలంలో నడుస్తుండటంతో ప్రజలకు, వ్యాపారులకు ఇబ్బంది తప్పడం లేదు.

ఆదాయం కోల్పోతున్న పంచాయతీ..

సాధారణంగా గ్రామపంచాయతీకి ఇంటి పన్నులు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిధులతో పాటు ఆయా గ్రామాల్లో నిర్వహించే వారసంత ద్వారా ఆదనపు ఆదాయం సమకూరుతుంది. కానీ మండల కేంద్రంలో అందుకు భిన్నమైన పరిస్థితి నెలకొంది. వార సంత ఏర్పడి దాదాపు పదేళ్లు అవుతున్నా.. నేటికి సంత నిర్వహణకు అధికారులు ప్రభుత్వ స్థలంను చూపించకపోవడంతో ప్రైవేట్ వ్యక్తికి చెందిన స్థలంలోనే సంత నిర్వహణ జరుగుతుంది. దీంతో సదరూ భూ యాజమని సంతలో ఏర్పాటు చేసే ప్రతీ దుకాణం నుంచి వారంకు రూ. 50 చొప్పున వసూళ్లు చేస్తున్నారు. ప్రజల ఇబ్బందులు..

వారసంతలో మౌలిక వసతులు లేకపోవడంతో అటు వినియోగదారులు, దుకాణదారులు ఇబ్బంది పడుతున్నారు. కూరగాయలు విక్రయించుకునేందుకు ఎలాంటి షెడ్లు లేకపోవడంతో వర్షాకాలం వ్యాపారస్తులు ఇబ్బంది ఎదుర్కొంటున్నారు. ప్రైవేట్ చేతులల్లో సంత నిర్వహణ ద్వారా గ్రామ పంచాయతీ ఏడాదికి దాదాపు లక్ష రూపాయల వరకు ఆదాయం కోల్పోతుంది. మండల కేంద్రంలోని ప్రభుత్వ భూమిలో మౌలిక సదుపాయాలు కల్పించి సంత నిర్వహణ చేపట్టాలి. లేదా ప్రస్తుతం సంత నిర్వహణ చేపతున్న స్థలంను పంచాయతీ లీజుకు తీసుకోని కనీస వసతులు కల్పించాలని మండల వాసులు డిమాండ్ చేస్తున్నారు.

స్థలం అందుబాటులో లేదు

మండల కేంద్రంలో వారసంత నిర్వహణ కోసం అందుబాటులో ప్రభుత్వం స్థలం లేకపోవడంతో పంచాయతీ ఆధ్వర్యంలో సంత నిర్వహణ చేపట్టడం లేదు. ప్రస్తుతం ప్రైవేట్ స్థలంలో నిర్వహిస్తున్న సంతకు సంబంధించిన భూ యాజమాని నుంచి ప్రతీ ఏడాది కొంత పారిశుద్ధ నిర్వహణ రుసుం వసూలు చేస్తున్నాం.

– వేముల మల్లేశ్, ఎంపీడీవో తిర్యాణి

ఆడబిడ్డలకు అండగా కల్యాణలక్ష్మి


చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే పాల్వాయి హరీశ్‌బాబు

కౌటాల: పేదింటి ఆడపిల్ల పెళ్లి ఖర్చులకు సాయంగా ఉండేందుకు ప్రభుత్వం కల్యాణలక్ష్మి పథకాన్ని అమలు చేస్తుందని సిర్పూర్ ఎమ్మెల్యే పాల్వాయి హరీశ్‌బాబు అన్నారు. సోమవారం కౌటాల రైతువేదిక భవనంలో ఆయన లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులైన వారు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. తుమ్మిడిహెట్టి వద్ద ప్రాణహిత ప్రాజెక్టు కడితే ఈ ప్రాంతం అభివృద్ధి చెందుతుందన్నారు. రూ. 10 కోట్ల నిధులతో గ్రామాల్లో సీసీ రోడ్లు వేస్తున్నామన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ పుష్పలత, ఆర్ఐ దిలీప్, దేవేందర్, బీజేపీ మండలాధ్యక్షుడు కుంచాల విజయ్, శ్యామల, బండురావ్, మితున్, భూమయ్య, చందు, మధుకర్, తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధికి బీజేపీ కృషి


సీసీరోడ్డు పనులు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

కాగజ్‌నగర్ రూరల్: గ్రామాల్లో మౌలిక వసతులు కల్పించేందుకు బీజేపీ కృషి చేస్తుందని ఎమ్మెల్యే హరీశ్‌బాబు అన్నారు. సోమవారం మండలంలోని చారిగాం రోడ్డు, ఎన్‌జీవోఎస్, డాడానగర్ గ్రామాల్లో జాతీయ ఉపాధిహామీ పథకం కింద మంజూరైన రూ. 30 లక్షల వ్యయంతో నిర్మించిన సీసీరోడ్లను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న జాతీయ ఉపాధి హామీ పథకం వల్ల గ్రామాల్లో సీసీరోడ్లు, డ్రెయినేజీలు నిర్మాణాలు చేపడుతున్నామన్నారు. కార్యక్రమంలో నాయకులు అరుణ్‌లోయా, సిందం శ్రీనివాస్, బాల్క శ్యాం, సుధాకర్, కార్తీక్, తిరుపతి, సాయి, అనిల్, మేడి కార్తీక్, కిరణ్, రేహన్, సతీశ్, గణేశ్ పాల్గొన్నారు.

రిజర్వాయర్‌కు మరమ్మతులు చేయాలి


వినతిపత్రం అందజేస్తున్న రైతులు

కాగజ్‌నగర్ రూరల్: మండలంలోని బురదగూడ మినీ రిజర్వాయర్‌కు మరమ్మతులు చేయాలని సోమవారం ఇరిగేషన్ ఈఈ ప్రభాకర్‌కు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ బురదగూడ, వంజీరి గ్రామాలకు సంబంధించిన మినీ రిజర్వాయర్ కట్ట గత ఏడాది భారీ వర్షాలకు తెగిపోయిందన్నారు. అలాగే ఒక తూము కూడా లేకపోడంతో సాగునీరు అందక రైతులు ఇబ్బంది పడుతున్నారన్నారు. వెంటనే రిజర్వాయర్‌కు మరమ్మతులు చేయించి రైతులను ఆదుకోవాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు ముంజం ఆనంద్‌కుమార్, కొట్రంగి నాందేవ్, పోశెట్టి, పాండు, కిషన్, మోర్లె, సత్యనారాయణ, రమేశ్, నానాజీ, భీంరావు, సంపత్‌కుమార్ పాల్గొన్నారు.

మూల్యాంకనం నుంచి మినహాయింపు ఇవ్వాలి

ఆసిఫాబాద్‌అర్బన్: పదో తరగతి మూల్యాంకనం విధుల నుంచి అనారోగ్యం, దూరభారంతో కొందరు ఉపాధ్యాయులకు మినహాయింపు ఇవ్వాలని జిల్లా కేంద్రంలో డీఈవో యాదయ్యకు సోమవారం పీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షుడు ఆడె ప్రకాశ్ వినతిపత్రం అందించారు. స్పాట్ వ్యాల్యుయేషన్ కేంద్రాలకు వెళ్లేందుకు చిన్న పిల్లలతో మహిళా ఉపాధ్యాయులకు, అనారోగ్యంతో మరికొందరికి ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు. ప్రవీణ్‌కుమార్, సంజీవని, ధర్మయ్య, సంతోష్, గోపాల్, మారుతి, గాయత్రిలకు మూల్యంకనం నుంచి మినహాయింపు ఇవ్వాలని కోరారు.

నిధులు విడుదల చేయాలని వినతి


వినతిపత్రం అందజేస్తున్న ఆపరేటర్లు

ఆసిఫాబాద్‌అర్బన్: సమగ్ర కుటుంబ సర్వే వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేసిన డాటా ఎంట్రీ ఆపరేటర్లకు చెల్లించాల్సిన నిధులు విడుదల చేయాలని సోమవారం జిల్లా కేంద్రంలో కలెక్టర్ వెంకటేశ్ దోత్రేకు వినతిపత్రం అందించారు. వారు మాట్లాడుతూ కులగణన పూర్తయి నాలుగు నెలలు గడుస్తున్నా నేటికీ డాటా ఎంట్రీ ఆపరేటర్లకు డబ్బులు చెల్లించకపోవడంతో ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. కలెక్టర్ సానుకూలంగా స్పందించి ఈ నెలాఖరులోగా డబ్బులు చెల్లించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారని తెలిపారు. కార్యక్రమంలో డాటా ఎంట్రీ ఆపరేటర్లు గడ్డల ప్రణయ్‌కుమార్, మాట్ల అనిల్, నెల్లి రవి తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధే ధ్యేయం


భూమిపూజ చేస్తున్న మాజీ జెడ్పీటీసీ

బెజ్జూర్: మారుమూల గ్రామాల అభివృద్ధే ధ్యేయంగా సిర్పూర్ ఎమ్మెల్యే పాల్వాయి హరీశ్‌బాబు పని చేస్తున్నారని బెజ్జూర్ మాజీ జెడ్పీటీసీ పాల్వాయి సుధాకర్ రావు అన్నారు. సోమవారం మండలంలోని కుంటలమానేపల్లి గ్రామంలో సీసీరోడ్డు నిర్మాణానికి భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నియోజకవర్గంలోని మారుమూల గ్రామాల అభివృద్ధికి ఎమ్మెల్యే పని చేస్తున్నారని అన్నారు. కేంద్ర ప్రభుత్వ సహాయంతో సీసీరోడ్ల నిర్మాణం చేపడుతున్నామన్నారు. కార్యక్రమంలో నాయకులు వెంకటేశ్, విజయ్, మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

అంబులెన్స్‌లో ప్రసవం

ఆసిఫాబాద్: పురిటి నొప్పులతో ఆసుపత్రికి తరలిస్తుండగా, అంబులెన్స్‌లో ప్రసవించిన సంఘటన సోమవారం సాయంత్రం జిల్లాలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే.. ఆసిఫాబాద్ మండలం గుండి గ్రామానికి చెందిన గర్భిణి విజేతకు పురిటి నొప్పులు రాగా, కుటుంబ సభ్యులు 108కి సమాచారం ఇచ్చారు. ఈక్రమంలో జిల్లా కేంద్రంలోని ప్రభుత్వాసుపత్రికి తరలిస్తుండగా, మార్గ మధ్యలో ప్రసవించింది. తల్లి, శిశువును స్థానిక ప్రభుత్వాసుపత్రికి తరలించారు. తల్లి, శిశువు క్షేమంగా ఉన్నట్లు ఈఎంటీ వెంకటేశ్, పైలట్ మల్లేశ్ తెలిపారు.

సన్న బియ్యం పంపిణీ


సన్న బియ్యం పంపిణీ చేస్తున్న డిప్యూటీ తహసీల్దార్

లింగాపూర్: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన సన్నబియ్యం పంపిణీ కార్యక్రమంలో భాగంగా లింగాపూర్ మండలంలోని చోర్‌పల్లి, కంచన్‌పల్లి గ్రామాల్లో సోమవారం డిప్యూటీ తహసీల్దార్ పెద్దిరాజు అర్హులైన కుటుంబాలకు సన్నబియ్యం పంపిణీ చేశారు. అనంతరం డిప్యూటీ తహసీల్దార్ పెద్దిరాజు గ్రామస్తులతో కలిసి సన్నబియ్యంతో భోజనం చేశారు. కార్యక్రమంలో గ్రామపటేల్, గ్రామస్తులు పాల్గొన్నారు.

జార్జ్‌రెడ్డి వర్ధంతి సభలు విజయవంతం చేయాలి


పోస్టర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

వాంకిడి: ఈనెల 10 నుంచి 14వ వరకు జిల్లా వ్యాప్తంగా నిర్వహించే కామ్రేడ్ జార్జ్‌రెడ్డి 53వ వర్ధంతి సభలను విజయవంతం చేయాలని పీడీఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి జగజంపుల తిరుపతి కోరారు. సోమవారం వాంకిడి మండలంలోని మోడల్ డిగ్రీ కళాశాలలో సభకు సంబంధించిన పోస్టర్ ఆవిష్కరించారు. ఉస్మానియా యూనివర్సిటీలో మతోన్మాదం, మహిళలపై జరిగే లైంగిక దాడులకు వ్యతిరేకంగా పోరాడిన గొప్ప విప్లవ వీరుడని కొనియాడారు. ఆయన ఆశయ సాధనకు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో పీడీఎస్‌యూ మండల నాయకులు సాయినాథ్, నాగరాజు, విష్ణు, గణేష్, శ్రావణి, వందన, సుమన్, అశ్లేషణ, పల్లవి, రేణుక పాల్గొన్నారు.

రేపు సమావేశం

ఇంద్రవెల్లి: భూమి కోసం భుక్తి కోసం పోరాటం చేసి 1980 ఏప్రిల్ 20న పోలీసు కాల్పుల్లో అసువుల బాసిన అమరవీరులకు ఈనెల 20న నిర్వహించే సంస్మరణ దినోత్సవం ఏర్పాట్లపై ఈనెల 9న స్తూపం వద్ద అత్యవసర సమావేశం నిర్వహించనున్నట్లు రగల్ జెండా ఉత్సవ కమిటీ అధ్యక్షుడు తోడసం నాగోరావ్ తెలిపారు.

బీజేపీలో చేరిక


కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్సీ

బెజ్జూర్: చింతలమానపల్లి బీజే పీ మండల నాయకులు ఒడిల శంకర్ కాంగ్రెస్‌లో చేరారు. సోమవారం కాగజ్‌నగర్ పట్టణంలోని ఎమ్మెల్సీ దండే విఠల్ నివాసంలో ఎమ్మెల్సీ ఆయనకు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ సిడాం గణపతి, కౌటాల మాజీ ఎంపీపీ నీకోడె గంగారాం, నాయకులు ఉమా మహేశ్, కొండు శంకర్, మేకల జనార్దన్ మారుతి, లాట్కరి మహేశ్, గోలేటి శంకర్, శ్రీనివాస్, షేక్ దస్తగిరి, విలాసాగరం తిరుపతి పాల్గొన్నారు.

తొలగిన ప్రమాదం


ట్రాన్స్‌ఫార్మర్‌ను పైకి ఎత్తుతున్న సిబ్బంది

వాంకిడి: 'ప్రమాదకరంగా ట్రాన్స్‌ఫార్మర్' అనే శీర్షికన ఆదివారం 'సాక్షి'లో ప్రచురితమైన కథనానికి విద్యుత్ శాఖ అధికారులు స్పందించారు. మండలంలోని ఖమాన గ్రామంలో కనర్గాం ఎక్స్‌రోడ్ వద్ద ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ను స్తంభాన్ని పైకి ఎత్తి బిగించారు. సమస్య పరిష్కారం అవడంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

సాక్షి ఎఫెక్ట్..

రాజ్యాంగ పరిరక్షణ అందరి బాధ్యత


పాదయాత్రలో పాల్గొన్న రాచకొండ శ్రీవర్ధన్

బెజ్జూర్: రాజ్యాంగ పరిరక్షణ అందరి బాధ్యత అని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాచకొండ శ్రీవర్ధన్ అన్నారు. మండలంలోని కుకుడ, తలాయి గ్రామాల్లో సోమవారం రాజ్యాంగ పరిరక్షణపై పాదయాత్ర నిర్వహించారు. తలాయి, తిక్కపెల్లి, పాపన్నపేట, గబ్బాయి, హెట్టిగూడ గ్రామాల్లో జై బాపు.. జై భీమ్.. జై సంవిధాన్ కార్యక్రమంలో భాగంగా భారత రాజ్యాంగ పరిరక్షణ గురించి గ్రామాల ప్రజలకు అవాహన కల్పించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు జగ్గా గౌడ్, విశ్వేశ్వర్, నాహిర్ అలీ, రషీద్, పెంటయ్య పాల్గొన్నారు.

రెబ్బెన: కేంద్రంలోని నరేంద్రమోదీ ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని కూని చేస్తుందని యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు గుండా శ్యాం అన్నారు. మండలంలోని నారాయణపూర్, జక్కులపెల్లి, కొమురవెల్లి, నంబాల గ్రామాల్లో జై బాపు, జై భీం, జై సంవిధాన్ కార్యక్రమాలను నిర్వహించారు. అంబేడ్కర్, మహాత్మాగాంధీ చిత్రపటాలతో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమాల్లో మండల అధ్యక్షుడు లావుడ్య రమేశ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దేవాజీ, సుదర్శన్ గౌడ్, కొవ్వూరి శ్రీనివాస్, రత్నం ఆనంద్‌రావు, గోగర్ల రాజేశ్ పాల్గొన్నారు.

అంబలి పంపిణీ


అంబలి పంపిణీ చేస్తున్న మాజీ ఎమ్మెల్యే

కౌటాల: కౌటాల వారసంతలో సోమవారం కోనేరు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అంబలి పంపిణీ కార్యక్రమాన్ని సిర్పూర్ మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ రోజు రోజుకూ ఎండ వేడి పెరుగుతుందని, ప్రజలు వేడి నుంచి ఉపశమనం పొందేందుకు అంబలి పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. సిర్పూర్ ప్రజలకు సేవ చేయడమే కోనేరు ట్రస్ట్ ఉద్దేశమన్నారు. కార్యక్రమంలో నాయకులు ఆదే వసంత్‌రావ్, మధుకర్, శ్రీనివాస్, లహంచు, మనీశ్, ప్రభాకర్‌గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

వాణిజ్యపరంగా అభివృద్ధి చెందాలి

గ్రామీణ ప్రాంతాలు వాణిజ్యపరంగా అభివృద్ధి చెందాలని సిర్పూర్ మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని తలోడి రోడ్డులో పెట్రోల్ పంపును ఆయన ప్రారంభించారు. మారుమూల మండలం దినదినంగా అన్నిరంగాల్లో అభివృద్ధి చెందాలన్నారు. గ్రామీణ ప్రాంతాల ప్రజలకు అన్ని సౌకర్యాలు అందుబాటులో రావాలన్నారు. కార్యక్రమంలో పంప్ డీలర్లు వొజ్జల వెంకన్న, కౌటాల మాజీ సర్పంచ్ వొజ్జల మౌనిశ్, బండి శైలజాగౌడ్, మధుకర్, మనీశ్, వసంతరావు, సంతోష్, శ్రీనివాస్, రమేశ్, ప్రశాంత్, ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

నకిలీ పత్తి విత్తనాల సరఫరాను అరికట్టాలి


కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

ఆసిఫాబాద్‌అర్బన్: జిల్లాలో నిషేధిత నకిలీ పత్తి విత్తనాల సరఫరాను అరికట్టాలని, సరఫరా చేస్తున్న వ్యక్తులపై క్రిమినల్ కేసులను నమోదు చేయానలి కలెక్టర్ వెంకటేశ్ దోత్రెకు సోమవారం బీసీ యువజన సంఘం ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. జిల్లా అధ్యక్షుడు ఆవిడపు ప్రణయ్ మాట్లాడుతూ.. జిల్లాలో ప్రధాన పంటగా దాదాపు 3.50 లక్షల ఎకరాల్లో పత్తి సాగు చేస్తున్నారని, అయితే కొందరు అక్రమార్కులు అడ్డదారిలో డబ్బులు సంపాదించాలనే ఉద్దేశంతో మహారాష్ట్ర, ఏపీ నుంచి నిషేధిత బీజీ- 3 నకిలీ విత్తనాలను, గడ్డి మందులను దిగుమతి చేసుకొని అమాయక రైతులను మోసం చేస్తున్నారని ఆరోపించారు. పత్తి విత్తనాలు సాగుతో పాటు గడ్డి మందులు వినియోగంతో భూసారం తగ్గి కాన్సర్ కారకాలు భూమిలో పెరుగుతాయన్నారు. కార్యక్రమంలో సాయికృష్ణ, సమ్మన్న, శ్రీకాంత్, నరేశ్ పాల్గొన్నారు.

మహాసభలు విజయవంతం చేయండి


కరపత్రాలు ఆవిష్కరిస్తున్న నాయకులు


కరపత్రాలు విడుదల చేస్తున్న నాయకులు

కెరమెరి: గిరిజన ఆదివాసీల కోసం ప్రత్యేక చట్టాలు, హక్కులు ఉన్నప్పటికీ నేటి ప్రభుత్వాలు వాటిని తుంగలో తొక్కుతున్నాయని వాటి అవగాహణ కోసం ఈనెల 12, 13, 14 తేదీల్లో జోడేఘాట్‌లో మహాసభలు నిర్వహిస్తున్నట్లు తుడుందెబ్బ రాష్ట్ర కో కన్వీనర్ కోట్నాక విజయ్ అన్నారు. సోమవారం మండలంలోని జోడేఘాట్‌ను సందర్శించారు. భీంకు నివాళులర్పించారు. అనంతరం మహా సభల కరపత్రాలు ఆవిష్కరించారు. ఆదివాసీ హక్కులను కాపాడేందుకు ముందుకు రావాలన్నారు. హక్కుల పరిరక్షణ కోసం నిరంతర పోరాటం సాగిస్తామన్నారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు కోవ విజయ్, మ్యూజియం క్యూరేటర్ దుందేరావు, నాయకులు కనక రమేశ్, పెందోర్ రాజేశ్వర్ పాల్గొన్నారు.

తిర్యాణి: ఈనెల 12 నుంచి 14 వరకు జోడేఘాట్‌లో నిర్వహించే తుడుందెబ్బ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు వెడ్మ భగవంత్‌రావు పిలుపునిచ్చారు. సోమవారం మండల కేంద్రంలోని కుమురం భీం చౌరస్తా వద్ద కరపత్రాలు ఆవిష్కరించారు. ఆదివాసీ హక్కుల సాధనకు తుడుందెబ్బ క్షేత్రస్థాయిలో అలుపెరగని పోరాటం సాగిస్తుందన్నారు. కార్యక్రమంలో గెడం సుభాశ్, పెందుర్ ధర్ము, మర్సుకోల అశోక్, గణపతి, బోజ్జిరావు, మారుతి పాల్గొన్నారు.